






# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

సోమవారం| 22 డిసెంబరు 2025

పేజీలు 8




పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

# మహిళలకే తెదేపా పట్టం



టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె కృష్ణమ్మ

- రెండు జిల్లాలకు మహిళా అధ్యక్షుల నియామకం
- కర్నూలు జిల్లాకు గుడిసెకు..నంద్యాల జిల్లాకు గౌరు
- మారిన తెదేపా వ్యూహం

ఉమ్మడి కర్నూలు జిల్లా నాయకత్వాన్ని అధికార తెలుగుదేశం పార్టీ ఇద్దరు మహిళలకు అప్పగించింది. ఆదోనికి చెందిన గుడిసె కృష్ణమ్మను కర్నూలు జిల్లా, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డిని నంద్యాల జిల్లా తెదేపా అధ్యక్షురాళ్లుగా నియమించింది. తెదేపా ఆవిర్భావం నుండి మహిళలకు జిల్లా అధ్యక్ష పదవి దక్కడం ఇదే తొలిసారి కాగా, రెండు జిల్లాలకు మహిళలనే అధ్యక్షురాళ్లుగా ఎంపిక చేసి తెదేపా సంచలనం నిర్ణయం తీసుకుంది. గుడిసె కృష్ణమ్మ గతంలో ఆదోని నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోగా, గౌరు చరిత 2019 ఎన్నికలకు ముందు తెదేపాలో చేరారు. 2024లో జరిగిన ఎన్నికల్లో ఆమె పాణ్యం నియోజకవర్గం నుండి తెదేపా అభ్యర్థిగా గెలుపొందారు. ఆమె భర్త గౌరు వెంకటరెడ్డి నంద్యాల జిల్లా తెదేపా అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వర్తించారు. మహిళలకు అప్పగించడం ద్వారా పలు వివాదాలకు పార్టీ తెర వేసినట్లయింది. తొలుత అధ్యక్షులుగా నియమితులు కాబోతున్నట్లు తెరమీదకు వచ్చిన వారి పేర్ల స్థానంలో కొత్త వారిని చేర్చడం వెనుక తెదేపా శ్రేణుల్లో వచ్చిన ఆగ్రహమే కారణమని తెలుస్తోంది. అంతే కాకుండా ఆయా పేర్ల మార్పు వెనుక ఎంపిలు, ఎమ్మెల్యేలు కూడా ఉన్నట్లు తెదేపా శ్రేణులు చెబుతున్నాయి.

కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో

కర్నూలు జిల్లాకు వాహిద్ హుసేన్, నంద్యాల జిల్లాకు ధర్మారం సుబ్బారెడ్డి పేర్లు దాదాపు ఖరారైనట్లు వార్తలు వచ్చాయి. నంద్యాల జిల్లా అధ్యక్ష స్థానానికి అడ్వకేట్ తులసిరెడ్డి పేరు కూడా వినిపించింది. తెదేపా అధికారిక సోషియల్ మీడియాలో ఈ రెండు పేర్లు అధికారికంగానే వచ్చాయి. హఠాత్తుగా ఇద్దరి పేర్ల స్థానంలో ఎవరి ఊహకు కూడా అందని పేర్లు జాబితాలో చోటు చేసుకోవడం వెనుక పార్టీ శ్రేణుల్లో వచ్చిన వ్యతిరేకతే కారణమని తెలుస్తోంది. 2024 ఎన్నికలకు ముందు వైకాపా నుండి తెలుగుదేశం పార్టీలో చేరిన నేతలకు అధ్యక్ష పదవులు కట్టబెట్టబోతున్నట్లు వచ్చిన వార్తలు తెలుగు తమ్ముళ్లలో కలకలం సృష్టించాయి. కేవలం డబ్బున్న వ్యక్తులకు అందులోనూ వైకాపా నుండి వచ్చిన నేతలకు పార్టీ పదవులు కట్టబెట్టే ముందు వేలం పాట నిర్వహించాలంటూ తెలుగు తమ్ముళ్ళు సోషియల్ మీడియా వేదికలో అధిష్టానానికి విజ్ఞప్తి చేసిన విషయాన్ని 'సూర్య' దినపత్రిక కథనంలో పేర్కొన్న విషయం తెలిసిందే. ఇది తెదేపాలో సంచలనం సృష్టించింది. సోషియల్ మీడియాతో పాటు పత్రికల్లోనూ తెలుగు తమ్ముళ్లలో కట్టలు తెంచుకుంటున్న ఆగ్రహాన్ని చూసిన తెదేపా అధిష్టానం అధ్యక్ష స్థానాలకు ఊహల్లో ఉన్న వారి పేర్ల స్థానంలో ఎవరూ ఊహించని వారికి కట్టబెట్టింది.

మిగతా 2లో

చిన్నారి బంగారు భవిష్యత్తుకు

## రెండు చుక్కలు

- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న కలెక్టర్ రాజకుమారి

ప్రకృతి హితం..

## హిందూ ధర్మం

- కర్నూలులో హిందూ సమ్మేళనంలో స్వామి పరాశ్రీ



మాట్లాడుతున్న రిటైర్డ్ జడ్జి కాశీభట్ల శివ ప్రసాద్

పోలియో చుక్కలతోనే పోలియో మహమ్మారిని

## తరిమికొట్టగలం

- రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి బిసి.జనార్ధన్‌రెడ్డి
- పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బి.సి



చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న మంత్రి బి.సి

# నేతల జన్మదిన వేడుకలు..ఆలూరులో మంటలు



ఆలూరులో మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న వైసీపీ నాయకులు

- ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్ వేదికగా రెండు పార్టీల మధ్య ఉద్రిక్తత
- ఒకే చోట వేడుకలు నిర్వహించే ప్రయత్నం

**కర్నూలు, మేజర్ న్యూస్ బ్యూరో :** వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి జన్మదిన వేడుకలను ఒకే చోట నిర్వహించేందుకు రెండు పార్టీల నేతలు చేసిన ప్రయత్నం ఆలూరులో ఉద్రికతకు కారణమైంది.

మిగతా 2లో



ఆలూరులో మంత్రి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న తెదేపా నాయకులు

సూర్య



# మహిళలకే తెదేపా పట్టం

(మొదటి పేజి తరువాయి)

కర్నూలు జిల్లా అధ్యక్ష పదవి ఆటోమోటివ్ రంగంలో పేరుగాంచిన అబ్దుల్ వాహిద్‌కు ఇవ్వబోతున్నట్లు సమాచారం రావడంతోనే తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, అధిష్టానం ఆదేశాలతోనే ఆయనకు పదవి ఇస్తున్నట్లు వార్తలు రావడంతో తెదేపా శ్రేణులు మౌనం వహించాయి. అయితే, తెదేపా శ్రేణుల్లో మౌనాన్ని అధిష్టానం అర్థం చేసుకున్నట్లు ఈ మార్పు స్పష్టం చేస్తోంది. అంతర్గత ఎన్నికల నిర్వహణలో భాగంగా అన్ని జిల్లాల్లో నిర్వహించిన అభిప్రాయ సేకరణలో కర్నూలు జిల్లాలో మెజారిటీ ఎమ్మెల్యేలు ప్రస్తుత అధ్యక్షుడు తిక్కారెడ్డి పేరును ప్రతిపాదించినట్లు వార్తలు వచ్చాయి. ఆయనకే మళ్లీ అధ్యక్ష పదవి వస్తుందన్న ఊహలూ ఉన్నాయి. కానీ, అధ్యక్ష స్థానంలో ఉంటూనే ఎమ్మెల్యేలు, ఎంపిలు అవినీతికి పాల్పడుతున్నారంటూ తిక్కారెడ్డి చేసిన వ్యాఖ్యలే ఆయనకు మళ్లీ పదవి దక్కకపోవడానికి కారణంగా భావిస్తున్నారు. ఆదోనికి చెందిన మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు పేరు కూడా అధ్యక్ష స్థానానికి వినిపించినా ఆయన ప్రత్యర్థి గుడిసె కృష్ణమ్మకు అధ్యక్ష పదవి ఇవ్వడం ద్వారా తెదేపా సంచలనం నిర్ణయం తీసుకుంది.

ఇక, నంద్యాల జిల్లా పార్టీ అధ్యక్షునిగా దాదాపు పేరు ఖారారైందని భావించిన ధర్మవరం సుబ్బారెడ్డి పేరు మార్పు వెనుక తెదేపా ప్రజాప్రతినిధుల ఒత్తిడి ఉన్నట్లు తెలుస్తోంది. నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి, డోన్, ఆళ్లగడ్డ ఎమ్మెల్యేలు కోట్ల జయ సూర్యప్రకాశ్‌రెడ్డి, భూమా అఖిలప్రియ తదితరులు ధర్మవరం సుబ్బారెడ్డి పేరును తీవ్రంగా వ్యతిరేకించడమే కాకుండా అధిష్టానం దృష్టికి ఆ విషయం తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. దీంతోనే ఆయన స్థానంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేరును పరిగణనలోకి తీసుకున్నట్లు చెబుతున్నారు. బైరెడ్డి కుటుంబానికి, గౌరు కుటుంబానికి మధ్య దూరం కొనసాగుతున్న పరిస్థితుల్లో గౌరు చరితను అధ్యక్షురాలిగా నిర్ణయించడం పార్టీకి ఎంత మేరకు కలసి వస్తుందో చూడాలి. ఈ రెండు వర్గాలు కలిసి పని చేయగలుగుతాయా? అన్నది చూడాలి. కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శిగా మంత్రి టి.జి.భరత్ అనుచరుడు పూల నాగరాజు యాదవ్‌కు దక్కగా, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ కుమారుడు ఎన్ఎండి ఫిరోజ్‌కు దక్కింది. రాబోయే స్థానిక ఎన్నికలు కొత్త అధ్యక్షులకు పెద్ద పరీక్ష అనడంలో ఎలాంటి సందేహం లేదు.

# ప్రకృతి హితం..హిందూ ధర్మం

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** హిందూ ధర్మాచరణలో పాటించే ప్రతి అంశం ప్రకృతి హి తమైనదని శ్రీ డాక్టర్ ఆదిత్య పరాశ్రి స్వామి చెప్పారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కర్నూలు నగరంలోని సంతోష్‌నగర్ బస్తిలో ఆదివారం నిర్వహించిన హిందూ సమ్మేళనంలో ఆయన ఆశీఃప్రసంగం చేశారు. హిందువు అంటేనే ప్రకృతి అని ఆయన అన్నారు. హిందూ మతం కాదన్న ఆయన అది ధర్మమని గుర్తించాలని చెప్పారు. ఉదయం సూర్య నమస్కారాలతో మొదలయ్యే హిందూ జీవనం ప్రకృతితో ముడిపడి ఉందని ఆయన అన్నారు. సనాతన హిందూ ధర్మంలో హిందువులు ఆచరిస్తున్న ప్రతి అంశానికి పేటెంట్ తీసుకోవలసిన అవసరం ఉందని ఆయన చెప్పారు. హిందువుల జనాభా దేశంలో తగ్గిపోతోందని, ప్రతి జంట ఐదు మంది పిల్లల్ని కని సైన్యానికి, హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఒక్కొక్కరి చొప్పున ఇవ్వాలని ఆయన కోరారు. రిటైర్డ్ జడ్జి, కర్నూలు విభాగ్ సంపర్క ప్రముఖ్ కాశీభట్ల శివప్రసాద్ మాట్లాడుతూ దేవుడి పటాలు పూజామందిరంలో పెట్టుకోవడానికి పరిమితం కాకూడదని, ఆయా దేవుళ్లను అనుసరించాలని సూచించారు. హిందువుల్లో నిర్లిప్తను సృష్టించడంలో బ్రిటీష్ నేతలు విజయం సాధించారని, హిందువు తాను హిందువునని విస్మరించిన పరిస్థితిని గుర్తించిన ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్జీ తిరిగి భారత్‌కు పూర్వవైభవం తెచ్చేందుకు వంద సంవత్సరాల క్రితం సంఘ్‌ను స్థాపించారని చెప్పారు. వందేళ్ల కష్టం ఫలితంగా హిందువుల్లో చైతన్యం వచ్చిందని, ఈ చైతన్యంతో భారత్‌ను విశ్వగురువుగా నిలపడం కోసం సంఘ్ పంచ పరివర్తన్ కార్యక్రమాన్ని తీసుకుందని ఆయన చెప్పారు.



హిందూ సమ్మేళనంలో పాల్గొన్న హిందూ సోదర,సోదరీమణులు

సమ్మేళనంలో హిందూ సమ్మేళన కమిటి అధ్యక్షులు మాధవకృష్ణ, గిరిజమ్మ పాల్గొన్నారు. వెంకటరమణ కాలనీలో నిర్వహించిన హిందూ సమ్మేళనలంలో ఆధ్యాత్మిక ప్రవచన కర్త కల్లే వేణుగోపాల్‌శర్మ, రాష్ట్ర సేవికా సమితి ఆంధ్ర ప్రాంత బౌద్ధిక్ ప్రముఖ్ కొండా లలిత, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ ఎండివిఎన్ రామశర్మ తదితరులు పాల్గొన్నారు. రెండు కార్యక్రమాల్లో వందలాది మంది హిందువులు పాల్గొన్నారు. గుత్తి పెట్రోల్ బంక్ సమీపంలోని సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఆ బస్తి హిందూ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కర్నూలు జిల్లా సహసంపర్క ప్రముఖ్ శేషారెడ్డి, ఆలయ కమిటి చైర్మన్ రామకృష్ణ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# చిన్నారి బంగారు భవిష్యత్తుకు రెండు చుక్కలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** 0-5 సంవత్సరాల లోపు చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేయించి తమ చిన్నారి బంగారు భవిష్యత్తుకు నిండు నూరేళ్లు రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల పట్టణం నూనెపల్లె ప్రాంతంలోని ఠాగూర్ పురపాలక ప్రాథమిక పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్, రాష్ట్ర వైద్యశాఖ జాయింట్ డైరెక్టర్ దేవసాగర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణలు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ చిన్నారుల బంగారు భవిష్యత్తుకు రక్షణ భవిష్యత్తుకు రక్షణ కల్పించాలన్నారు. దేశవ్యాప్తంగా 1995 సంవత్సరం ఉంచి పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తున్నామని పోలియో రహిత దేశంగా భారత్ నిలవాలన్నదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వాల నిరంతర కృషి ఫలితంగా ఈ లక్ష్యాన్ని సాధించగలిగామని అన్నారు. పోలియో వ్యాధి మూడు రకాలుగా ఉంటుందన్నారు. టైప్-1 రకం ఇప్పటికి కొన్ని చుట్టుపక్కల దేశాల్లో కనిపిస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఏడాది జిల్లాలో 2లక్షల 35వేల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. పుట్టిన వెంటనే శిశువుకు కూడా రెండు పోలియో చుక్కలు వేయవచ్చని తెలిపారు. వేయించుకోలేని వారు వారి ఇంటి వద్దకే వచ్చి సిబ్బంది పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు.

**పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన ఫయాజ్ :** నంద్యాల పట్టణంలోని 4వ వార్డు పరిధిలోని పీపుల్స్ రిక్రియేషన్ క్లబ్, రవికిండర్ గార్డెన్ పాఠశాలలో ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఫయాజ్ హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. దేశ భవిష్యత్తు నేటి చిన్నారుల ఆరోగ్యంపైనే ఆధారపడి ఉందన్నారు. పోలియో మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రతి తల్లిదండ్రులు భాగస్వాములు కావాలన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ రంగప్రసాద్, 4వ వార్డు ఇన్‌చార్జి షేక్ మజీద్, టీడీపీ బూత్ ఇన్‌చార్జి ఖాజా హుసేన్, తదితరులు పాల్గొన్నారు.



పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఫయాజ్

# నేతల జన్మదిన వేడుకలు..ఆలూరులో మంటలు

(మొదటి పేజి తరువాయి)

ఆదివారం రెండు పార్టీ నేతలు పోటా పోటీగా జన్మదిన వేడుకలను ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్‌లో నిర్వహించేందుకు చేసిన ప్రయత్నం పోలీసులకు తలబొప్పి కట్టించింది. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో నిర్వహించేందుకు వైకాపా ఏర్పాట్లు చేసుకుంది. ఇదే సమయంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ వైకుంఠం జ్యోతి, ఇతర తెదేపా నేతలు నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి జన్మదిన వేడుకలు నిర్వహించుకుంటామంటూ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌కు చేరుకున్నారు. రెండు వర్గాలు ఘర్షణ పడే పరిస్థితి కనిపించడంతో జోక్యం చేసుకున్న పోలీసులు వైఎస్సార్సీపి నేతలను పార్టీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. చెక్ పోస్టు నుండి బైక్‌ర్యాలీగా వెళుతున్న వైఎస్సార్సీపి కార్యకర్తలు గెస్ట్‌హౌస్ ముందు వెళుతున్న నేపథ్యంలో రెండు వర్గాలు విజిల్స్, కేకలు వేసుకుని నినాదాలు చేశారు. దీంతో ఇరు పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు రెండు వర్గాలను చెదరగొట్టారు. గెస్ట్‌హౌస్‌లో తెదేపా శ్రేణులు, వైకాపా కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులుతమతమనేతలజన్మదినవేడుకలను నిర్వహించుకున్నాయి.

## పోలియో చుక్కలతోనే పోలియో మహమ్మారిని తరిమికొట్టగలం



పోలియో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్‌న్యూస్:** ఆదివారంనాడు బనగానపల్లె ప్రియదర్శిని పాఠశాల నందు పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రెండు పోలియో చుక్కలు చిన్నారుల నిండి జీవితానికి భరోసా అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకోవాలని పోలియోను శాస్వతంగా నివారించాలని వారు తెలిపారు.

# టీడీపీ జిల్లా అధ్యక్షులుగా గుడిసె కృష్ణమ్మ

**– అభిమానుల్లో అంబరాలంటిన సంబరాలు..**

**– బాధ్యతలను నేరవేరుస్తూ... పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా – గుడిసె కృష్ణమ్మ**

**ఆదోని,మేజర్ న్యూస్ :** టీడీపీ జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా ఉన్న ఆదోని గుడిసె కృష్ణమ్మకు ఆదివారం ఖరారు చేశారు. ఏళ్ల తరబడి పార్టీని నమ్ముకొని ఎన్నో ఇబ్బందులను సహించి పార్టీకి కృషి చేసిన నాయకులకు, సమన్యాయం జరిగిందంటూ అభిమానులు సంబరాలు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీలో ప్రతి సామాన్య కార్యకర్తను కూడ పార్టీ అధీష్టానం గుర్తిస్తుందన్న విషయాన్ని కృష్ణమ్మ పదవి నిదర్శనమం టున్నారు. అధీష్టానం నుండి జిల్లా అధ్యక్షులుగా ఆదోనిగుడిసె కృష్ణమ్మను ఎన్నిక చేయడంపై అభిమానులు పండుగ చేసుకున్నారు. పార్టీ అధీష్టానానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ముందుగా అభిమానులు, కార్యకర్తలు కలిసి స్వీట్లు పంచుకొని బాణ సంచ పేలుస్తూ, సంబరాల్లో మునిగి తేలారు. అనంతరం పార్టీ నాయకులు, అభిమానులు కుల బంధువులు కృష్ణమ్మను స్వగృహంలోని కలిసి పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితినాయకులు రామ్‌భీం నాయుడు, తదితర నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం సభనుద్దేశించి పార్లమెంట్ జిల్లా అధ్యక్షులుగానూతనంగా ఎన్నుకోబడ్డ గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ, తండ్రితో సమానమైన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జిల్లా అధ్యక్షులుగా పదవి ఇచ్చినందుకు అభినందనలు తెలిపారు. తనపై పెట్టిన బాద్యతలను సక్రమంగా నేరవేరుస్తూ, కర్నూలుజిల్లాలోని టీడీపీ పార్టీ అభివృద్ధికి ఆహర్నిశలు కృషి చేస్తూ, పని చేస్తానన్నారు. ప్రతి నియోజకవర్గంలో పర్యటించి కార్యకర్తలను సమన్వయం చేస్తూ, పార్టీ కార్యకర్తల అభ్యున్నతకు నిరంతరం పాటు పడతానని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్ష పదవికి సహకరించిన పల్లా శ్రీనివాస్, టీజీ భరత్, నిమ్మల రామా నాయుడు, తిక్కారెడ్డి, బి.టి. నాయుడు, కె. ఈ శ్యాంబాబు, మీనాక్షి నాయుడు, వైకుంఠం జ్యోతి, రాఘవేంద్ర, తదితర నాయకులు అందరికి కృతజ్ఞతలు తెలిపారు.



నూతన జిల్లా అధ్యక్షులను సన్మానిస్తున్న కురువకార్పొరేషన్ చైర్మన్

# మండలంలో 98 శాతం పల్స్ పోలియో


పోలియో చుక్కలు వేస్తున్న వైద్యాధికారి డా.భగవాన్‌దాస్

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలో 98 శాతం పల్స్ పోలియో చుక్కలను చిన్నారులకు అందించినట్లు ఎంపీహెచ్ఈఓ హుస్సేన్ రెడ్డి తెలిపారు. ఆదివారం ప్రభుత్వ ఆదేశాల మేరకు భారతదేశం నుంచి పోలియో మహమ్మారిని పారద్రోలే కార్యక్రమంలో భాగంగా తిమ్మాపురం, గాజులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 7439 మంది 5 సంవత్సరాల్లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు అందించడం జరిగిందని అన్నారు. ఆయా గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. దేవస్థానాల పరిధిలో 41, మొబైల్ ద్వారా 26 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని అన్నారు. నేటి నుంచి ఇంటింటికి తిరుగుతూ మిగితా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి 100 శాతం పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. పోలియో చుక్కల కేంద్రాలను మండల వైద్యాధికారులు డా.భగవాన్‌దాస్, డా.వెంకట్ రెడ్డిలు పర్యవేక్షణ చేశారు.

# అన్నదానానికి రూ.69 వేలు విరాళం

**పాణ్యం, మేజర్‌న్యూస్ :** పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన ప్రముఖ శైవక్షేత్రం కొత్తూరు సుబ్రమణ్యేశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్ధం ప్రతి ఆదివారం, మంగళవారం రోజులలో నిర్వహించబడుతున్న నిత్యాన్న దానానికి భక్తులు ఆదివారం రూ.69,116 లు విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఈఓ రామకృష్ణ తెలిపారు. కర్నూలు పట్టణానికి చెందిన కె.మోహన్ కుమార్, గాయత్రీ కుమారుడు నాగరిత్విక్‌లకు స్వామి వారు ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా రూ.69,116లును విరాళంగా అందజేశారు. స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించి దాతలకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వర్ రావు, పాల్గొన్నారు.


విరాళం అందజేస్తున్న భక్తులు

# రహదారిలో ప్రవహిస్తున్న మురుగునీరు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:**


వైకాపా కార్యాలయం ఎదురుగా ప్రవహిస్తున్న మురికినీరు

పట్టణంలోని పలు గృహ సముదా యాల వద్ద ప్రధాన రహదారిపై మురుగునీరు ప్రవహిస్తున్నా ప్యాపిలి మేజర్ గ్రామ పంచాయితీ అధికారులు, సిబ్బంది పట్టించుకోకపోవడం దారుణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పెట్రోల్ బంక్ ప్రాంతంలో ఉన్న వైయస్ఆర్‌సిపి కార్యాలయం పక్కన ఉన్న వీధిలోని గృహాల నుండి మురికి నీరు ప్రవహిస్తుండటంతో, దీంతో దుర్వాసన వెదజల్లుతుండటంతో ఇబ్బందికరంగా ఉందని, అయితే గ్రామ పంచాయితీ సిబ్బంది నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని, డ్రైనేజి కాల్వలు, సిసి రోడ్లు నిర్మించిసమస్యలను పరిష్కరించాలనిప్రజలు కోరుతున్నారు.

# డోన్ యశోద హాస్పిటల్‌లో అరుదైన చికిత్స

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ప్రముఖ డాక్టర్ సుంకన్న ఆధ్వర్యంలో ఆదివారం యశోద హాస్పిటల్ నందు అరుదైన శస్త్రచికిత్స చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని దొరపల్లె గ్రామానికి చెందిన నాగేశ్వరమ్మ అనే మహిళ కడుపులో 3.5 కేజిల అండాశయ కణితి, 2.5 కేజిల ఫైబ్రాడ్ గడ్డలను తొలగించారు. శస్త్రచికిత్స చేసిన ప్రముఖ డాక్టర్లు డాక్టర్ సుంకన్న, డాక్టర్ చంద్రారెడ్డి, డాక్టర్ బాలసారయ్యలు విజయవంతంగా ఆపరేషన్ చేశారు. అనంతరం ఆపరేషన్‌ను విజయవంతంగా చేసిన డాక్టర్లకు మహిళ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.


మహిళకు శస్త్రచికిత్స చేస్తున్న వైద్యులు

# పోలియో చుక్కల పంపిణీ విజయవంతం

**– ఆరేకల్లులో కమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్లు పిల్లలకు పల్స్‌పోలియో**

**ఆదోని, మేజర్ న్యూస్:** ఆదోని నియోజకవర్గంలోని ఆరేకల్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు గారి ఆదేశాల మేరకు పోలియో చుక్కలను కమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్లు సూర్య నారాయణ, రామకృష్ణలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 0–5 సంవత్సరాల పిల్లలకు ప్రతి పిల్లవాడికి పోలియో చుక్కలువేయించి పిల్లల ఆరోగ్యభద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి వెంకటేష్ చౌదరి, ఆరేకల్ భీమా, నాగన్న, శీన, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.


పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న హౌసింగ్, కమ్మకార్పొరేషన్ డైరెక్టర్లు

# ఘనంగా జననేత జగన్ పుట్టిన రోజు వేడుకలు

**– వైసిపి కార్యాలయంలో కేక్ కట్‌చేసి సంబరాలు**

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేసుకొన్న జననేత జగన్ పుట్టిన రోజు వేడుకలను వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం వైఎస్సార్‌సిపి అధినేత, రాష్ట్ర మాజి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని మాజి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు కౌన్సిలర్ విజయ్‌చౌదరి, వైసిపి నాయకులు అంజాద్ అలి, సయ్యద్ మీర్‌ల ఆధ్వర్యంలో వైసిపి కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ తన ఐదేళ్ళ పాలనలో ప్రజల మనుస్సును గెలుచుకున్నారని, అలాంటి జన నాయకుడి పాలనను మల్లి కోరుకుంటున్నారని అన్నారు. ఆయన ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకుంటూ నిండు నూరేళ్లుగా రాష్ట్రానికి సుపరిపాలన అందించాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాళ్లు, అభిమానులు పాల్గొన్నారు.


కేక్‌కట్‌చేసి జగన్ పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటున్న నాయకులు, కార్యర్తలు అభిమానులు

# ఆస్పరిలో నారా బ్రాహ్మణి జన్మదిన వేడుకలు

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** ఆస్పరి మండల కేంద్రంలో ఆలూరు తాలుక ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ ఆదేశాల మేరకు నందమూరి అడపడుచు నారావారి ఇంటి వెలుగు శ్రీమతి నారా బ్రాహ్మణి జన్మదిన వేడుకలను ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ బిల్లేకల్ వెంకటేశ్వర్లు, ఆస్పరి టీడీపీ మండల కన్వీనర్ కురువ గోవిందప్ప ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నారా బ్రాహ్మణి సామాజిక సేవలో కాని, వ్యాపారరంగంలో తనదైన శైలిలో దూసుకుపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి మాజీ ఎంపిపి కృష్ణ యాదవ్, సొసైటీ డైరెక్టర్ సంజన్న, మండల టీడీపీ యూత్ అధ్యక్షులు రఘు యాదవ్, టీడీపీ తాలుకా యూత్ నాయకులు మహేష్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ సుదర్శన్, అలిగేర లక్ష్మన్న, హలిగేర రాము, తొగలగల్లు మాజీ సర్పంచ్ కృష్ణ, దొడ్డి మాజీ సర్పంచ్ సోమలింగప్ప, ఏడి శ్రీనివాసులు, హంపయ్య, తేవుల గోపాల్, నవీన్ యాదవ్, సింహాద్రి, నరేష్ యాదవ్, తెలుగుదేశం పార్టీ అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

# 100శాతం పల్స్ పోలియో కార్యక్రమం పూర్తి

**దొర్నిపాడుమేజర్,న్యూస్:** మండల పరిధిలోని డబ్ల్యు కొత్తపల్లె ప్రాథమిక వైద్య కేంద్రం పరిధిలోని 15 పల్స్ పోలియో కార్యక్రమంలో 100శాతం పూర్తి చేసినట్లు డబ్ల్యుకొత్తపల్లె ప్రాథమిక వైద్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నేగల హుసేని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి.హెచ్.సి పరిధిలో 0 నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలు 1784 మంది ఉండగా వారందరికీ పల్స్‌పోలియో చుక్కలు 100 శాతం వేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం మండల పరిధిలోని క్రిష్టిపాడు గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ హెల్త్ సెంటర్‌లో డాక్టర్ రుహుల్లా ఖాన్ పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఆమె పిల్లలకు తప్పకుండా పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని మిగిలి ఉన్న పిల్లలకు 22,23తేదీలలో ఆరోగ్య సిబ్బంది చిన్నారుల ఇంటి వద్దకు వెళ్లి పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నేగల హుసేని, డాక్టర్ రుహుల్లా ఖాన్, ఎంపిహెచ్ఈఒ బాబయ్య, హెల్త్ సెంటర్ సి.హెచ్.ఒ విమల, ఎ.ఎన్.ఎం చెన్నమ్మ, ఆశా కార్యకర్తలు లత, లక్ష్మి, ఫార్మసిస్టు శేఖర్, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# రాంపురంలో ఘనంగా మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు

**–తండ్రికి తగ్గ తనయుడు –ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి**

**మంత్రాలయం రూరల్,మేజర్ న్యూస్ :** దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి తండ్రికి తగ్గ తనయుడుగా ప్రజల్లో గుర్తింపు పొందడం జరిగిందని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి జన్మదినవేడుకలను పురస్కరించుకొని వైఎస్సార్సిపి నేత ప్రదీప్‌రెడ్డితో కలిసి మండల అధ్యక్షులు భీమారెడ్డి, ఇంచార్జి విశ్వనాథ్‌రెడ్డి, నియోజకవర్గ డాక్టర్స్ వింగ్ అధ్యక్షులు దశరథరెడ్డి, పెట్రోల్ బంకు శీనన్న ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అంతకుముందు మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య శాలువ కప్పి సన్మానించారు. చట్నేహళ్ళి సర్పంచ్ అంజిని, ఎంపిటీసీ రామాంజనేయులు, ఆల్లింగప్ప, గంగుల మల్లికార్జున, యూత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోగా, ఎమ్మిగనూరు నియోజకవర్గం గుడికల్లు గ్రామానికి చెందిన యూత్ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి శాలువ కప్పి కేక్ కట్ చేయించి సంబరాలు జరుపుకున్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగిన జగన్మోహన్‌రెడ్డిముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. దేవుడి దయ, ఏపి ప్రజల ఆశీస్సులతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండా లని నియోజకవర్గ వ్యాప్తంగా దేవాలయాల్లో పూజలు నిర్వహించారు.


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే

# ఏ.కోడూరులో ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలను ఆదివారం మండల పరిధిలోని ఏ.కోడూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ సంజీవ రెడ్డి, మాజీ జడ్పీటీసీ లాలిస్వామి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఎంపీపీ సంజీవ రెడ్డి మాట్లాడు తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు విరివిగా అందించిన ఘనత ఆయన ఒక్కడికే దక్కుతుందని అన్నారు. ప్రజల వద్దకే పాలన అందించడం జరిగిం దని అన్నారు. వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మాజీ జడ్పీటీసీ ఫ్లోర్‌లీడర్ చింతమాణి లాలిస్వామి మాట్లాడుతూ రాజన్న తనయుడు జగనన్న జనరంజక పాలన అందించడం జరిగిందని అన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తలు, అభిమాను లు, గ్రామ ప్రజల సమక్ష్యంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనం గా జరుపుకుని మిఠాయిలు పంచుకున్నారు. అమ్మిరెడ్డి, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వీరాభి మాణి శ్రీను, ముడిమెల పుల్లారెడ్డి, గ్రామ ప్రజలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ సిఎం వైయస్.జగన్ జన్మదిన వేడుకలు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ప్యాపిలి పట్టణ వైయస్ఆర్‌సిపి కార్యాలయ ఆవరణలో మండల వైకాపా నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైయస్ఆర్‌సిపి నాయకులు మెట్టు వెంకటేశ్వరరెడ్డి, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బొర్రా మల్లికార్జునరెడ్డి, గడ్డం భువనేశ్వరరెడ్డి, రాజా మురళీకృష్ణ, బోరెడ్డి కృష్ణారెడ్డి, వి.శ్రీనివాసరెడ్డి, బోరెడ్డి రఘునాథ్‌రెడ్డి, సుంకయ్య, బోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కొండయ్య, జింకల అంజి, మస్తాన్‌ఖాన్, బషీర్, పిక్కిలి పాండు, పిఆర్.పల్లి ప్రేమ్‌సాగర్‌రెడ్డి, రంగన్న, ఇమాముద్దీన్, నిజాం, పర్వతం



కార్యక్రమంలో పాల్గొన్న ప్యాపిలి మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు

శ్రీనివాసరెడ్డి, అలేబాదు ప్రవీణ్, మద్దిలేటి, వెంగళాంపల్లె రంగస్వామి, కలచట్ల రామ్మూర్తి, నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలియోపై విజయం .. రెండు చుక్కలతోనే

**– సింగిల్ విండో ఛైర్మెన్ ఎ. షాబుద్దీన్, పట్టణ అధ్యక్షులు వేణు**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** చిన్నారులు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా పోలియోరహితంగా ఉండాలంటే రెండు పోలియే చుక్కలతోనే సాధ్యమని, ప్రతి ఒక్క తల్లిదండ్రులు మీ చిన్నారులు పోలియోపై సంపూర్ణ విజయం సాధించేందుకు పోలియో చుక్కలు వేయించాలని సింగిల్ విండో చైర్మన్ ఎ. షాబుద్దీన్, టిడిపి పట్టణ అధ్యక్షులు వేణులు అన్నారు. ఆదివారి పల్స్‌పోలియే కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సూపరెండెంట్ డా. రాయుడు ఆధ్వర్యంలో పోలియే చుక్కల కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా సింగిల్ విండో చైర్మన్



పోలియో చుక్కలు వేస్తున్న సింగిల్ విండో ఛైర్మెన్ షాబుద్దీన్, పట్టణ అధ్యక్షులు వేణు

షాబుద్దీన్, పట్టణ అధ్యక్షులు వేణులు హాజరై చిన్నారులకు పోలియే చుక్కలు వేశారు. ఈ సందర్భంగా షాబుద్దీన్, వేణులు మాట్లాడుతూ మీ చిన్నారుల నిండు జీవితాన్న రెండు చుక్కలు వేయించాలన్నారు. చిన్నారులు పోలియో భారిన పడకుండా ఉండేందుకు ప్రభుత్వం పోలియో చుక్కల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ఏ ఒక్కరు కూడా పోలియోత బాధపడకూడదనే సంకల్పంతో ప్రభుత్వం అందిస్తున్న పోలియో చుక్కలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలియే రాహిత దేశంగా మార్చాలన్నదే మన పాలకుల ధ్యేయమని, ప్రతి ఒక్కరు పోలియో చుక్కలు వేయించి పోలియోపై సంపూర్ణ విజయం సాధించి పోలియోను దేశం నుంచి తరిమి కొట్టేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. పోలియే చుక్కల కార్యక్రమంలో తహశీల్దార్ రత్నరాధిక వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. డా. చిరంజీవి, స్టాఫ్ నర్స్ అరుణ, చిన్నారులతో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జననేత మాజీ సిఎం వైయస్.జగన్ పుట్టినరోజు వేడుకలు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** జననేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం పట్టణంలోని స్థానిక వైయస్ఆర్‌సిపి కార్యాలయంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు కేక్‌ను కట్ చేసి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సంబరాలు చేసుకున్నారు. అందులో భాగంగా కార్యాలయం నందు నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమానికి వైకాపా నాయకులు, కార్యకర్తలు, యువకులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తాన్ని దానం చేశారు. అదేవిధంగా పాతబస్టాండ్‌లోని మాజీ ఎమ్మెల్యే బిపి.శేషారెడ్డి విగ్రహం వద్ద వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వైకాపా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఏపి మీట్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ ఎం.శ్రీరాములు, ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, జడ్పి



కేక్‌ను తినిపించుకుంటూ సంబరాలు చేసుకుంటున్న వైకాపా నాయకులు, కార్యకర్తలు

టిసి బద్దల రాజ్‌కుమార్, వైకాపా మండల అధ్యక్షులు సోమేష్ యాదవ్, నంద్యాల జిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షులు పోస్టు ప్రసాద్, ప్రముఖ న్యాయవాది ఎం.నాగభూషణం రెడ్డి, డోన్ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ టి.రామచంద్రుడు, పట్టణ వైకాపా అధ్యక్షులు మల్లికార్జునరెడ్డి, ఆర్ఈ.రాజవర్ధన్, తిరునాంపల్లె తిరుమలరెడ్డి, రాజేంద్రనాథ్‌రెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో ఘనంగా వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కేక్‌ను తినిపించుకుంటున్న వైకాపా నాయకులు, కార్యకర్తలు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజును పత్తికొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని వైయస్ఆర్‌సిపి కార్యాలయంలో జడ్పిటిసి దాదిపోగు సుంకన్న కేక్ కటింగ్ చేసి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజును ఘనంగా వైయస్ఆర్‌సిపి నాయకులు జరుపుకున్నారు. అనంతరం పాతబస్టాండ్‌లో ఉన్న స్వర్గీయ డాక్టర్ వైయస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలల వేసి ఘన నివాళులర్పించారు. మండల పరిధిలోని పిక్కినివానిపల్లె, రామళ్ళకోట, ఎస్.బోయిన్‌పల్లె గ్రామాలలో మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్‌సిపి నాయకులు కోఆప్షన్ మెంబర్ మాలిక్ భాష, విక్రమ్‌సింహారెడ్డి, చక్రపాణిరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, వైయస్ఆర్‌సిపి మండల టియుసి అధ్యక్షులు రెహమాన్‌భాష, అనకల బాలాజీ, ముత్యాల దేవరాజు, ప్రకాష్‌రెడ్డి, పసుల సిద్దయ్య, అశోక్‌రెడ్డి, నరేంద్రనాయుడు, గోపి, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు తప్పకుండా వేయించండి

**ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** చిన్నారులకు పోలియో చుక్కలు తప్పకుండా వేయించారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సూచించారు.

ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్లో ఆదివారం పల్స్ పోలియో సందర్భంగా చిన్నారులకు ఆమె పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకటి నుండి ఐదు సంవత్సరాల పిల్లలందరికి పల్స్ పోలియో చుక్కలు వేయిపించాలని తల్లిదండ్రులకు తెలిపారు. పోలియో కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

**మిడుతూరు,నందికొట్కూరు, మేజర్‌న్యూస్ :** చిన్నారులు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా పోలియోరహితంగా ఉండాలంటే రెండు పోలియే చిన్నారుల జీవితాలకు ఆధారమని రాష్ట్ర ప్రభుత్వం డిసెంబరు 21న పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించి చిన్నారులు పోలియో మహమ్మారి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం నందికొట్కూరు పట్టణంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. నందికొట్కూరు పట్టణంలోని అన్ని అంగన్‌వాడీ సెంటర్లలో ,పాఠశాలలలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా కొనసాగినట్లు అధికారులు తెలిపారు.



# పల్స్ పోలియో విజయవంతం



8వ అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఆరోగ్య సిబ్బంది

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలో అన్ని పోలింగ్ బూత్‌లలో, అంగన్‌వాడి కేంద్రాలతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీలలోని ఆరోగ్య ఉపకేంద్రాల నందు ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టారు. పట్టణంలోని 8వ అంగన్‌వాడి కేంద్రం నందు హెల్త్ సూపర్‌వైజర్ ఎస్.శోభారాణి, ఆశవర్కర్ కే.విజయమ్మల ఆధ్వర్యంలో 0–5 సంవత్సరాల వయస్సులోపు పిల్లలకు పోలియో చుక్కలను వేశారు. అదేవిధంగా మండల పరిధిలోని ఎస్.బోయిన్‌పల్లి గ్రామ సర్పంచ్ నర్సింగ్ శివజ్యోతి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. అలాగే గోవర్ధనగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఎన్‌సిడి నోడల్ అధికారి మదార్‌పురం, బింగిదొడ్డి గ్రామాలను సందర్శించి పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గోవర్ధనగిరి ఆరోగ్య ప్రాథమిక కేంద్రం నందు 98.4 శాతం పోలియో చుక్కలు వేశారు. మిగిలిన వారికి 22, 23వ తేదిలలో ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించి పోలియో చుక్కలను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవర్ధనగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ నవీన్‌కుమార్, డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, వైద్య సిబ్బంది, హెల్త్ సూపర్‌వైజర్లు అన్నమ్మ, ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ అధికారి కే.జాన్‌పాల్, అంగన్‌వాడి టీచర్లు జె.లలిత, చంద్రకళావతి, అంగన్‌వాడి హెల్పర్ డి.మద్దమ్మ, ఆశకార్యకర్త కె.విజయమ్మ, లక్ష్మీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నదే

**– మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ**

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** రాజకీయాలకతీతంగా ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నదే మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పేర్కొన్నారు. ఆదివారం మాజీ ముఖ్యమంత్రి జగనన్న జన్మదిన సందర్భంగా శారద వృద్ధాశ్రమంలో వృద్ధులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వృద్దులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రభుత్వఆసుపత్రుల్లో పండ్లు, బ్రేడ్లు పంపిణీ మాజీ ఎమ్మెల్యే చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశంలోనే ఏ ముఖ్యమంత్రిఅమలు చేయని విధంగా సంక్షేమపథకాలను అమలు చేసిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. జగనన్న ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందన్నారు. జగనన్న మళ్లీ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఈకార్యక్రమంలోఎంపిపి నారాయణ దాసు, మాజీ సర్పంచ్ సోమశేఖర్, మండల కార్యదర్శి కారం నాగరాజు, వైసీపీ నాయకులు బనగాని శ్రీనివాసులు, సర్పంచ్ శ్రీరాములు, గుండు మహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



వృద్ధాశ్రమంలో కేక్ కట్‌చేస్తున్న మాజీఎమ్మెల్యే

# ప్రజల మనస్సులను చూరగొన్న జననేత వైఎస్ జగన్

**-మాజీ ఎమ్మెల్యే గంగుల నాని**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మంచి పాలనా నించిప్రజా రంజక పాలన అందించి ప్రజల మనసులను చూరగొన్న జననేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే గంగుల నానిఅన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్. జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మాజీ ఎమ్మెల్యే గంగుల నాని కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు గంగుల నాని, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు మరియు గంగుల అభిమానుల మధ్య కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు తినిపించారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గంగుల నాని మాట్లాడుతూ మంచి పాలనా అందించి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల మనసులను చూరగొన్నారన్నారు. రాబోయే రోజుల్లో జరగబోయే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు రాష్ట్ర ప్రజలు వైకాపాను ఆదరిస్తారని వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారిముఖ్యమంత్రి అవుతారన్నారు. ఎంపీపీగజ్జలరాఘవేంద్రారెడ్డి, కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి,మాజీ మార్కెట్‌యార్డ్‌వైస్‌చైర్మన్ నరసింహారెడ్డి, వైకాపానాయకులుసునీల్ పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గంగుల నాని

# నిండు జీవితానికి.. రెండు చుక్కలు



**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేయించడం పరిపూర్ణమైన జీవితం ఇచ్చిన వారమవుతామని మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మిగనూరు పట్టణంలో పల్స్ పోలియో కేంద్రంలో చిన్నారులకు ఆయన పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారత్ ఇప్పటికే పోలియో రహిత దేశంగా గుర్తింపు పొందినప్పటికీ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలియో వైరస్ సోకితే చిన్నారులు జీవితాంతం అంగవైకల్యంతో బాధపడే ప్రమాదం ఉందని తెలిపారు. ఐదేళ్లలోపు వయసున్న చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. గతంలో వేయించినా సరే మళ్లీ వేయించడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని స్పష్టం చేశారు. పట్టణంలో ఐదేళ్ల లోపు 10, 894 పిల్లలు ఉన్నారని, వారికి పోలియో చుక్కలు వేసేలా కేంద్రాలు ఏర్పాటు చేసి 96 శాతం పూర్తి చేసినట్లు కమిషనర్ తెలిపారు. అలాగే పట్టణంలోని ఆయా వార్డులో పార్టీ నాయకులు, కౌన్సిలర్లు పోలియో కేంద్రాల వద్ద పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమం ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్స్‌పోలియో విజయవంతం



**మిడుతూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గ్రామాలలో మరియు మండల కేంద్రంలోపల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతంగా పూర్తిచేశారు. క మిడుతూరు సిహెచ్సి, కడుమూరు పీహెచ్‌సీలోనూ, స్థానిక వైద్యశాలలోను పల్స్ పోలియో ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డిహాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారుస ఈ ఎంపీడీవో దసరామయ్యకార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఏరియా హాస్పటల్‌లో పోలియో చుక్కల కార్యక్రమాన్ని పరిశీలించటంతో పాటు గ్రామాల్లో పలు పోలియో చుక్కల కేంద్రాలను ఆయనసందర్శించారు. స్థానిక ఆరోగ్య కేంద్రం వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. దాదాపుగా అన్ని కుటుంబాలలో ఉన్న ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించారు. మండల పరిధి లోమరియు గ్రామాలలో 98 శాతం,3360 మంది చిన్నారులకు తొలిరోజే పోలియో చుక్కలు వేశారు. చౌట్కూరు గ్రామంలో చిన్న గోకారి నరసింహ గౌడ్ ,శబ్ భాష, చిన్నారులకు పోలియో చుక్కలు వేశారుమిగిలిన చిన్నారులకు సోమ, మంగళవారాలలో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయటం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ శ్రీనివాసులు ఏపీఎం సుబ్బయ్య డాక్టర్లు వైద్య సిబ్బంది అంగన్వాడీ టీచర్లు సూపర్వైజర్లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో వైసీపీకి భారీ షాక్

**-వైసీపీకి రాజీనామ చేసిన శ్రీశైలం మండల అధ్యక్షుడు వట్టి వెంకటరెడ్డి**
**-పార్టీలో ఆత్మ గౌరవాన్ని తాకట్టుపెట్టి పనిచేయలేక రాజీనామా**



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** వైసీపీకి శ్రీశైలం మండలంలో భారీ షాక్ తగిలింది.ఆ పార్టీ మాజీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి,ప్రస్తుత శ్రీశైలం మండల అధ్యక్షుడు వట్టి వెంకట రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన జిల్లా అధ్యక్షులకు,పార్టీ కేంద్ర కార్యాలయానికి రాజీనామా పత్రాన్ని పంపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆత్మ గౌరవాన్ని తాకట్టుపెట్టి పనిచేయలేక రాజీనామా చేస్తున్నట్లు మీడియాకు ఆయన తెలిపారు.గత ఎన్నికల్లో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి సుండిపెంట గ్రామంలో వైఎస్ఆర్సిపి మెజార్టీ సాధించినప్పటికీ శ్రీశైలంలో ఉన్న ఒక స్వార్థ వలస నాయకుడి నోటి దురుసుకి,అక్రమాలకు దాదాపు 5వేలకు పైగా ప్రత్యర్థి పార్టీ మెజార్టీ సాధించిన విషయం ప్రతి వైఎస్ఆర్సిపి కార్యకర్తకు తెలిసిందన్నారు.దేవాదాయ శాఖ ఉద్యోగులపై చివరికి పూజారులను,మల్లికార్జున స్వామిని సైతం అవమానకరంగా బండ బూతులు తిడుతూ పార్టీకి తీవ్ర నష్టం చేసి,ఓటమికి కారణమైన అతని విషయం తెలిసి కూడా,తనకు ఎన్నికల అనంతరం కూడా రాష్ట్రస్థాయి పదవులు కట్టబెడుతూ తిరిగి వైఎస్ఆర్సిపి పార్టీని ఓటమిదిశగా నడిపించే ప్రయత్నాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ తన రాజీనామాను చేస్తున్నట్లు తెలిపారు.

# గ్రామాలలో పల్స్ పోలియో కార్యక్రమాలు



**తుగ్గలి,మేజర్‌న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాలను వైద్య అధికారులు డాక్టర్ కిరణ్, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ రోజా రమణి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగవైకల్యం ను శాశ్వతంగా నివారించేందుకు ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అందువల్ల గ్రామాలలోనే 0 నుండి 5 సంవత్సరాలలోపు చిన్నారులకు పల్స్‌పోలియోచుక్కలు వేయించాలని చిన్నారుల తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ మహేశ్వరి, ఫార్మసిస్ట్ లు రమేష్, రాజేష్, ఎంపీహెచ్ఈఓ లు వెంకటరమణయ్య, బందయ్య, పి హెచ్ ఎన్ లు సరస్వతి, రామక్కా, సూపర్వైజర్ నాగమ్మ, విద్యా భారతి, హెల్త్ అసిస్టెంట్ రామాంజనేయులు, సాంబ, హెల్త్ కార్యదర్శి పద్మావతి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజం కొరకు కృషి చేద్దాం

**డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల**

**డోన్,మేజర్‌న్యూస్:** భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని, అందరి కృషి వల్లనే పోలియో మహమ్మారి భారిన పడకుండా పిల్లలను రక్షించుకోవడం సాధ్యపడుతుందని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. 2025 డిసెంబర్ 21వ తేది పోలియో చుక్కల కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని కెవిఎస్‌కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలతోపాటు కంభాలపాడు సర్కిల్ నందు జ్యోతి మిత్రమండలి



చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే కోట్ల

ఆధ్వర్యంలో వినియోగదారుల సంక్షేమ సంస్థ అధ్యక్షులు సాధనగిరి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం చిన్నారులకు ఎమ్మెల్యే కోట్ల పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం సమాజ భవిష్యత్తుకు పునాది అని, పోలియో వంటి ప్రాణాంతక వ్యాధులను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, వైద్య సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎర్రకోట లోకల్ .. ఎమ్మెల్యేగానే జగనన్నను కలుస్తా

**★మీఅందరి ఆశీర్వాదం అందివ్వాలి**
**★జగనన్న జన్మదినోత్సవంలో ఎర్రకోట రాజీవ్‌రెడ్డి**

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఎర్రకోట అంటే ఎమ్మిగనూరుకు లోకల్ లీడర్ .. ఇక్కడ ఎవరు వచ్చి ఎన్నికల్లో నిలుస్తామన్నా కూడా 2029 ఎన్నికల్లో తనకే టికెట్ వైకాపా అధినేత జగనన్న అందిస్తారని , జగనన్నను శాసనసభలో మీ అందరి ఆశీర్వాదంతో గెలుపును అందుకుని ఎమ్మెల్యేగా కలుస్తానంటూ ఎమ్మిగనూరు వైకాపా సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 53వ జన్మదిన దిన వేడుకలు ఎర్రకోట ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నుండి వైఎస్ఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలి చేపట్టిన ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి,రాజీవ్‌రెడ్డిలు ముందుగా దివంగత నేత రాజన్న విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పిం చారు. అనంతరం అక్కడనే రక్తదానశిభిరం ఆరంభించారు. ఈసంద ర్భంగా 200 మందికిపైగా వైకాపా శ్రేనులు రక్తదానం చేశారు. రక్తదాతలకు ప్రసంశాపత్రాలను అందించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు అందించారు. అశేషంగా తరలివచ్చిన జగనన్న, ఎర్రకోట అభిమానుల మద్య కేక్ కట్‌చేసి 53 వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎర్రకోట రాజీవ్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మిగనూరులో వైకాపా ఆవిర్భావం నుండి జగనన్న వెనుక ఎర్రకోట కుటుంబం ఉందని గుర్తుంచుకుని ఎవరైనా మాట్లాడాలన్నారు. అదంగా ఇక్కడ ప్రజలకు తెలుసన్నారు. అంతేకాదు జగనన్నకు కూడా ఎర్రకోట కుటుంబంపై ఉన్న ప్రేమను రాగాలతోనే చెన్నకేశవరెడ్డి కుటుంబాన్ని ఆదరించి మరోమారు తనను



ఎమ్మిగనూరు వైకాపా సమన్వయకర్తగా నియమితులు చేశారన్నారు. ఇక్కడ ఎవరికి భయపడం, కేసులకు అసలే వెనకాడం అంటూ కార్యకర్తలకు అండగా నిలబడతాం అని భరోసాని ఇచ్చారు. ఈకార్యక్రమంలో బిఆర్ బసిరెడ్డి, కెఆర్ అక్ష్మికాంత రెడ్డి, గడ్డం నారాయణరెడ్డి, కోటేకల్ లక్ష్మన్న, ఎంపిపి కేవన్న, నాగలదిన్నె నాయకులు అతావుల్లా, ప్రబాకర్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి భరోసా రెండు చుక్కలు

**-ప్రతి తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి**
**-టీడీపీ నాయకుడు దేరెడ్డి శివనాగిరెడ్డి**

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా నంద్యాల పట్టణంలో ఆదివారం చుక్కల పంపిణీ కార్యక్రమం ముమ్మరంగా సాగింది. రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్ ఆదేశాల మేరకు, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి. ఫిరోజ్ ఆధ్వర్యంలో



పలు వార్డుల్లో నేతలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. నందమూరి నగర్ మరియు వైయస్సార్ నగర్ (38వ వార్డు) పరిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ ఇన్చార్జి దేరెడ్డి శివనాగిరెడ్డి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలియో రహిత సమాజం కోసం ప్రతి తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్యకృష్ణ, ఆశా వర్కర్ సుభద్ర, అంగన్వాడీ టీచర్ హేమలత, ఆయమ్మ నాగేంద్రమ్మ, అటెండర్ సుంకన్న మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. చిన్నారులకు చుక్కలు వేయించడంతో పాటు, టీకాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు.

# పోలియో చుక్కల కార్యక్రమంలో బీజేపీ నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని రాజటాకీస్ వెనుక 25వ వార్డులో ఉన్న అంగన్‌వాడి కేంద్రంలో పోలియో చుక్కల కార్యక్రమంలో బీజేపి నాయకులు పాల్గొని 0-5 సంవత్సరాల వయస్సులోపు పిల్లలందరికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని బీజేపి రాష్ట్ర కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్‌రెడ్డి, నాయకులు ఆర్మీరామయ్యలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యమే సమాజానికి బలమైన పునాది అని, పోలియో వంటి ప్రాణాంతక వ్యాధులను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అందుకు పిల్లల తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. పోలియో రహిత సమాజం ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, బీజేపి నాయకులు జిల్లా ఐటీ



సెల్‌కన్వీనర్ అరబోలు వీరేష్, సి.చెన్నారెడ్డి, హరినాయుడు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పెద్ద బోధనంలో క్యాండిలైట్ సర్వీస్

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి,మండల పరిధిలోని పెద్ద బోధనం, చాగలమర్రిలోని మార్తోమా మిషన్ సెంటర్, క్రైస్తవ దేవాలయాలలో క్యాండిలైట్ సర్వీసులు చర్చి ఫాదర్, రెవరెండ్ చెంచుల రవీంద్రనాథ్, మార్తొమ మిషన్ సెంటర్ రెవరెండ్ ఏబీఎన్ అచ్చన్‌లా ఆధ్వర్యంలో క్యాండిల్స్ వెలిగించి, ముందస్తు యేసుక్రీస్తు పుట్టుకను( సెమీ క్రిస్టమస్ ) ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద భోదనం పరిశుద్ధ స్టీఫెన్ సి ఎస్ ఐ చర్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. యేసుక్రీస్తు పుట్టుక ఒక ఆశ్చర్యం, క్రీస్తు పుట్టుకతోనే జనాభా లెక్కలు చేయడం జరిగింది. ఆధ్యాత్మిక సేవలో ప్రతి ఒక్కరు మెలిగి క్రీస్తు బోధనలు పాటించాలని కోరారు.




# పౌరసత్వం

**పౌరసత్వం :**

- పౌరసత్వం అనే పదం ఆంగ్లభాషలోని Citizenship అనే పదానికి అనువాదం .
- 'Citizenship" అనే పదం లాటిన్ భాషలోని "సివిస్" మరియు "సివిటాస్" అనే పదాల నుండి ఆవిర్భవించింది. సివిస్ అనగా పౌరులు, సివిటాస్ అనగా నగరం అని అర్థం
- భారత రాజ్యాంగంలోని రెండవ భాగంలో 5 నుండి 11 వరకు గల ప్రకరణలు దీనిని గురించి వివరిస్తాయి. మన భారత దేశములో ఏకపౌరసత్వ విధానం అమలులో ఉంది. ఈ విధానాన్ని మనం బ్రిటన్ నుండి గ్రహించాము.
- పౌరసత్వం అనే అంశం కేంద్ర జాబితాలో ఉంది.
- వాస్తవానికి, పౌరసత్వ చట్టం (1955) కూడా కామన్వెల్త్ పౌరసత్వాన్ని అందించింది. కానీ, ఈ నిబంధనను పౌరసత్వ (సవరణ) చట్టం, 2003 రద్దు చేసింది.
- 1955 నాటి పౌరసత్వ చట్టం పౌరసత్వం పొందటానికి ఐదు మార్గాలను నిర్దేశిస్తుంది, అవి జననం, సంతతి, నమోదు, సహజత్వం మరియు భూభాగాన్ని చేర్చడం.

**పౌరసత్వాన్ని పొందే పద్ధతులు :**

**1. పుట్టుకతో పౌరసత్వం :**


- జనవరి 26,1950న లేదా తరువాత, కానీ జూలై 1,1987 కి ముందు భారతదేశంలో జన్మించిన వ్యక్తి తన తల్లిదండ్రుల జాతీయతతో సంబంధం లేకుండా పుట్టుకతో భారత పౌరుడిగా ఉంటాడు.
- జూలై 1,1987 న లేదా తరువాత భారతదేశంలో జన్మించిన వ్యక్తి తన తల్లిదండ్రులలో ఒకరు పుట్టిన సమయంలో భారత పౌరులైతే మాత్రమే భారత పౌరుడిగా పరిగణించబడతారు.
- ఇంకా, డిసెంబర్ 3,2004 న లేదా తరువాత భారతదేశంలో జన్మించిన వారి తల్లిదండ్రులు ఇద్దరూ భారత పౌరులు లేదా వారి తల్లిదండ్రులలో ఒకరు భారత పౌరుడు మరియు మరొకరు వారి పుట్టిన సమయంలో అక్రమ వలసదారు కాకపోతే మాత్రమే భారత పౌరులుగా పరిగణించబడతారు.

**2. వారసత్వంతో పౌరసత్వం :**

- జనవరి 26,1950 న లేదా తరువాత భారతదేశం వెలుపల జన్మించిన వ్యక్తి, కానీ డిసెంబర్ 10,1992 కి ముందు, అతని తండ్రి పుట్టిన సమయంలో భారత పౌరుడు అయితే, సంతతికి చెందిన భారత పౌరుడు.
- 1992 డిసెంబర్ 10న లేదా ఆ తరువాత భారత దేశం వెలుపల జన్మించిన వ్యక్తి, అతని తల్లిదండ్రులలో ఎవరైనా అతను పుట్టిన సమయంలో భారత పౌరులైతే, భారత పౌరుడిగా పరిగణించబడతారు.

**3. నమోదు ద్వారా పౌరసత్వం :**

- కేంద్ర ప్రభుత్వం, ఒక దరఖాస్తుపై, ఈ క్రింది వర్గాలలో దేనికైనా చెందిన వ్యక్తిని (అక్రమ వలస దారుడు కాని వ్యక్తి) భారత పౌరుడిగా నమోదు చేసుకోవచ్చు,
- అవిః (1) రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేయడానికి ముందు 7 సంవత్సరాలు భారతదేశంలో సాధారణంగా నివసించే భారతీయ సంతతికి చెందిన వ్యక్తి (2) అవిభక్త భారతదేశం వెలుపల ఏ దేశంలోనైనా లేదా ప్రదేశంలో సాధారణంగా నివసించే భారతీయ సంతతికి చెందిన వ్యక్తి(3) భారత పౌరుడిని వివాహం చేసుకుని, రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేయడానికి ముందు ఏడు సంవత్సరాలు భారతదేశంలో సాధారణంగా నివసించిన వ్యక్తి (4) భారత పౌరులుగా ఉన్న వ్యక్తుల మైనర్ పిల్లలు (5) పూర్తి వయస్సు మరియు సామర్థ్యం ఉన్న వ్యక్తి, అతని తల్లిదండ్రులు భారత పౌరులుగా నమోదు చేయబడ్డారు(6) పూర్తి వయస్సు మరియు సామర్థ్యం ఉన్న వ్యక్తి, లేదా అతని తల్లిదండ్రులలో ఒకరు, ఇంతకు ముందు స్వతంత్ర భారత పౌరుడు, మరియు సాధారణంగా భారతదేశంలో నివసించే వ్యక్తి, రిజిస్ట్రేషన్ కోసం వెంటనే పన్నెండు నెలల సామర్థ్యం గల వ్యక్తి .




**4. సహజీకృత పౌరసత్వం :**

- భారత ప్రభుత్వం రూపొందించిన చట్టాలకు లోబడి నిర్ణీత అర్హతలు కలిగి దరఖాస్తు చేసుకున్న విదేశీయులకు భారత పౌరసత్వం కల్పించబడుతుంది .అయితే ఈ క్రింది అర్హతలు కలిగి ఉండాలి .

(1) దరఖాస్తు సమర్పించే తేదికి ముందు 12నెలల నుండి భారత దేశములో నివసించి ఉండాలి, లేదా భారత ప్రభుత్వ సేవలలో ఉండాలి, ఈ రెండు కలిపి కూడా ఉండవచ్చు .

(2) పైన పేర్కొన్న 12 నెలల ముందు కాలంలో గడిచిన 14 సంవత్సరాలలో కనీసం 11 సంవత్సరాల పాటు భారత దేశములో నివసించి ఉండాలి లేదా భారత ప్రభుత్వ సేవలలో ఉండాలి.

(3) రాజ్యాంగం లోని 8 వ షెడ్యుల్ లోని ఏదైనా ఒక భాషలో ప్రావీణ్యం కలిగి ఉండాలి .

(4) మంచి ప్రవర్తన కలిగి ఉండాలి

**5. భారత దేశం చేసుకున్న భూభాగాల ద్వారా పౌరసత్వం**

- 1950 జనవరి 26 తర్వాత ఏదైనా కొత్త భూభాగం భారత దేశములో విలినమైనపుడు అ భూభాగంలోని ప్రజలకు భారత పౌరసత్వం లభిస్తుంది . ఉదాహరణ పాండిచ్చేరి, గోవా భారత్ లో చేరడం.

**పౌరసత్వం కోల్పోవడం**

- పౌరసత్వ చట్టం (1955) చట్టం కింద లేదా రాజ్యాంగం ప్రకారం అంతకుముందు పొందిన పౌరసత్వాన్ని కోల్పోవడానికి మూడు మార్గాలను నిర్దేశిస్తుంది, అవి త్యాగం, రద్దు మరియు లేమి.

**1. త్యాగం ద్వారా**

- పూర్తి వయస్సు, సామర్థ్యం కలిగిన భారత పౌరుడు ఎవరైనా తన భారత పౌరసత్వాన్ని త్యజిస్తున్నట్లు ప్రకటించవచ్చు. ఆ ప్రకటనను నమోదు చేసిన తర్వాత, ఆ వ్యక్తి భారత పౌరుడిగా ఉండటం ఆగి పోతుంది. అయితే, భారతదేశం నిమగ్నమైన యుద్ధ సమయంలో అటువంటి ప్రకటన చేస్తే, దాని నమోదును కేంద్ర ప్రభుత్వం నిలిపివేస్తుంది.
- ఒక వ్యక్తి తన భారతీయ పౌరసత్వాన్ని త్యజించినప్పుడు, ఆ వ్యక్తి యొక్క మైనర్ బిడ్డ కూడా భారత పౌరసత్వాన్ని కోల్పోతాడు. అయితే, అటువంటి పిల్లవాడు పద్దెనిమిది సంవత్సరాల వయస్సు వచ్చినప్పుడు, భారత పౌరసత్వాన్ని తిరిగి పొందవచ్చు.

**2. ముగింపు లేదా తొలగించుట ద్వారా..**

- ఒక భారతీయ పౌరుడు స్వచ్ఛందంగా (ఉద్దేశ పూర్వకంగా, తెలిసి, ఒత్తిడి, అనవసరమైన ప్రభావం లేదా బలవంతం లేకుండా) మరొక దేశం యొక్క పౌరసత్వాన్ని పొందినప్పుడు, అతని భారతీయ పౌరసత్వం స్వయంచాలకంగా రద్దు చేయబడుతుంది. అయితే, భారతదేశం నిమగ్నమైన యుద్ధ సమయంలో ఈ నిబంధన వర్తించదు.

**3. బలవంతంగా రద్దు చేయడం :**

- కేంద్ర ప్రభుత్వం భారత పౌరసత్వాన్ని తప్పనిసరిగా రద్దు చేస్తుంది, ఒకవేళ (1) పౌరుడు మోసం ద్వారా పౌరసత్వం పొందటం (2) పౌరుడు భారత రాజ్యాంగానికి విధేయత చూపకపోవటం, (3) పౌరుడు యుద్ధ సమయంలో శత్రువుతో చట్టవిరుద్ధంగా వ్యాపారంయటం, లేదా కమ్యూనికేట్ చేయటం (4) పౌరుడు, నమోదు లేదా పౌరసత్వం పొందిన ఐదు సంవత్సరాలలోపు, ఏ దేశంలోనైనా రెండు సంవత్సరాలు ఖైదు చేయబడటం మరియు (5) పౌరుడు సాధారణంగా ఏడు సంవత్సరాలు నిరంతరం భారతదేశం వెలుపల నివసించటం.

**ఏక పౌరత్వం లక్షణం – భారత దేశం :**

- భారత రాజ్యాంగం సమాఖ్య అయినప్పటికీ, ద్వంద్వ రాజకీయ వ్యవస్థను (కేంద్రం మరియు రాష్ట్రాలు) కలిగినప్పటికీ, ఇది ఒకే పౌరసత్వాన్ని, అంటే భారత పౌరసత్వాన్ని మాత్రమే అందిస్తుంది.
- భారతదేశంలోని పౌరులు యూనియన్‌కు మాత్రమే విధేయత చూపాలి. ప్రత్యేక రాష్ట్ర పౌరసత్వం లేదు. మరోవైపు, యూఎస్ఏ, స్విట్జర్లాండ్ వంటి ఇతర సమాఖ్య రాష్ట్రాలు ద్వంద్వ పౌరసత్వ వ్యవస్థను స్వీకరించాయి.
- యూఎస్ఏలో, ప్రతి వ్యక్తి యూఎస్ఏ పౌరుడే కాదు, అతను ఏ రాష్ట్రానికి చెందినవాడో ఆ రాష్ట్రానికి చెందిన పౌరుడు కూడా. అందువల్ల, అతను రెండింటికీ విధేయత చూపుతాడు మరియు ద్వంద్వ హక్కులను పొందుతాడు–ఒకటి జాతీయ ప్రభుత్వం మరియు మరొకటి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రదానం చేయబడుతుంది.

**పౌరసత్వం గురించి వివరించే నిబంధనలు :**

- **ఆర్టికల్ 5:** రాజ్యాంగం ప్రారంభ సమయానికి భారత పౌరుడు ఎవరు, 26 జనవరి 1950 నాటికి భారత దేశంలో నివాసం (డొమిసైల్) కలిగి ఉండి,
  1. భారతదేశంలో పుట్టినవారు లేదా
  2. తల్లిదండ్రులలో ఒకరు భారతదేశంలో పుట్టినవారు లేదా 3. 26 జనవరి 1950కి ముందు కనీసం 5 సంవత్సరాలు భారతదేశంలో నివసించినవారు - పౌరులుగా పరిగణించబడతారు.
- **ఆర్టికల్ 6:** పాకిస్తాన్ నుండి భారతదేశానికి వలస వచ్చినవారి పౌరసత్వం.

⌘ 19 జూలై 1948కి ముందు వచ్చినవారు – పుట్టుక ఆధారంగా – నిరంతర నివాసం ఉండే పౌరులు.

⌘ 19 జూలై 1948 తర్వాత వచ్చినవారు – ప్రభుత్వ అధికారుల వద్ద నమోదు చేయించాలి.

⌘ ఉదాహరణ : డా. మన్మోహన్ సింగ్ ,L.K. అద్వానీ

**ఆర్టికల్ 7:** పాకిస్తాన్‌కు వలస వెళ్లినవారు భారత పౌరులు కారు.

- 1947 మార్చి 1 తర్వాత భారత దేశము నుండి పాకిస్తాన్ కి వలస వెళ్ళిన వారు భారతీయులుగా పరిగణించబడరు, కాని తిరిగి రిజిస్ట్రేషన్ ద్వారా భారత భూభాగం లోకి ప్రవేశిస్తే వారికి పౌరసత్వం లభిస్తుంది. కానీ తిరిగి శాశ్వత నివాసం కోసం అనుమతి తీసుకొని వచ్చి, నమోదు చేసుకుంటే – పౌరసత్వం తిరిగి పొందవచ్చు.

**ఆర్టికల్ 8:** విదేశాల్లో నివసిస్తున్న భారతీయ మూలం కలిగిన వారు, తల్లిదండ్రులు లేదా ముత్తాతలు భారత దేశంలో పుట్టి ఉంటే, భారత రాయబార కార్యాలయంలో నమోదు చేసుకొని పౌరులవుతారు.

**ఆర్టికల్ 9:** స్వచ్ఛందంగా విదేశీ పౌరసత్వం పొందిన వారు – భారత పౌరులు కారు.

**ఆర్టికల్ 10:** ఈ ఆర్టికల్స్ ప్రకారం పౌరులు పార్లమెంట్ చట్టం ప్రకారం పౌరసత్వాన్ని కొనసాగిస్తారు.

**ఆర్టికల్ 11:** పౌరసత్వం పొందడం లేదా కోల్పోవడం గురించి చట్టం చేయడానికి పార్లమెంట్‌కు అధికారం ఉంటుంది. ఇదే ఆధారంగా 1955 పౌరసత్వ చట్టం ఏర్పడింది.



సత్య ఇర్గదిండ్ల
SATYA SIR APP
9177323403

## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

# పల్స్ పోలియో విజయవంతం


చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న టిడిపి నాయకులు ఖాజాపీరా

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** 0-5 సంవత్సరాల లోపు చిన్నారులను భవిష్యత్తులో పోలియో మహమ్మారి భారిన పడకుండా వారి నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించడం మనందరి బాధ్యత అని టిడిపి సీనియర్ నాయకులు, ముస్లిం మైనారిటీ నాయకులు ఖాజాపీరా, తొప్పెల శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రం ప్యాపిలి, జలదుర్గం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, అంగన్‌వాడి కేంద్రాల్లో వైద్య సిబ్బందికి చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. అందులో భాగంగా ప్యాపిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డాక్టర్ రంగారెడ్డి, డాక్టర్ రాహుల్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో టిడిపి నాయకులు, ఖాజాపీరా, తొప్పెల శ్రీనివాసులు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, పట్టణ అధ్యక్షులు కొంగనపల్లి మధు, చలా వీరాంజనేయులు, ప్రిన్సిపల్ మదు, ఎస్‌కె.వలి, పుల్లయ్య, శ్రీను, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన బాలలే రేపటి బలమైన పౌరులు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** పోలియో రహిత సమాజ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తుందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వేల్పనూరు గ్రామంలో ఆరోగ్య కేంద్రం వద్ద వెలుగోడు పట్టణంలోని ఇందిరా నగర్, ఎంపీయుపి స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి పిల్లలకు పోలియో చుక్కల మందులు వేశారు. ఆరోగ్యవంతమైన బాలలే రేపటి బలమైన పౌరులుగా ఎదుగుతారని అన్నారు.


పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

# నిండు జీవితానికి రెండు చుక్కలు – ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి


పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే


**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** నిండు జీవితానికి రెండు చుక్కలు ఎంతో అవసరమని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా, ఎమ్మెల్యే 0-5 సంవత్సరాల్లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సిపి మండల అధ్యక్షులు భీమారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తంగడంచలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** మండలంలోని తంగడంచ గ్రామంలో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. వైసీపీ నాయకులు మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ప్రజల సంక్షే మం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. జనం మెచ్చిన నేత జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో దినేష్, సురేష్, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సంజీవ, శ్రీను, రాజన్న, మధు, హుస్సేన్ బాషా, కామృత్‌బాషా, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.


జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న వైసీపీ నాయకులు

# ఘనంగామాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు


జగన్మోహన్‌రెడ్డి చిత్రపటాన్ని అందజేస్తున్న గ్రామస్థులు

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల పరిధిలోని పెద్దతుంబళం గ్రామంలో కాంట్రాక్టర్ బసవరాజు ఆధ్వర్యంలో మాజీ సీఎం జగన్మోమన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మనస్సున్న మహారాజు జగన్ అని, పేదల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. 2029 ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో సీఎం కావడం ఖాయమన్నారు.

# కోవెలకుంట్లలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలో పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా 0-5 సంవత్సరాల్లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. రేవనూరు పిహెచ్‌సి పరిధిలో 18 బూత్‌లలో 1475 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయించారు. మాయలూరు పిహెచ్‌సి పరిధిలో 16 బూత్‌లలో 2933 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయించారు. పోలియో నిర్మూలనలో భాగంగా పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని డా.మహబూబ్ సుబహాని, డా.రాబర్ట్ కెనడీలు తెలిపారు.

# సంక్షేమం, అభివృద్ధిలో జగనన్నను మించిన సిఎం లేరు

★ జగనన్న జన్మదిన వేడుకల్లో బుట్టారేణుకమ్మ రక్తదానం

★ నమ్మిన వారికి అండగా నిలుస్తామన్న బుట్టా కుటుంబం

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలో 2029 నుండి, 2024 వరకు సంక్షేమం అంటే ఏమిటో ప్రజలకు నవరత్నాలు అందించి పేద కుటుంబాలకు ఆర్థిక బరోసాని ఇస్తూనే, రాష్ట్రంలో విద్య, వైద్యం, వాలెంటియర్ వ్యవస్థ, సచివాల వ్యవస్థతతో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు అందించడం. అభివృద్ధికి వేసిన బాటలు ఎన్నో ఉన్నాయని ఇలాంటి సంక్షేమ, అభివృద్ది ని రెండు కళ్లలా చూపిన సిఎంగా ఒక వైఎస్ జగనన్న మాత్రమే మనం చూస్తున్నాం అంటూ కర్నూలు మాజీ ఎంపి వైకాపా పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మిగనూరులోని


రక్తదానం చేస్తున్న మాజీ ఎంపి బుట్టారేణుక

తన పార్టీ క్యాంపు కార్యాలయంలో జగనన్న 53వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. 100 మంది పార్టీ నాయకులు, యువకులు రకతదానం చేశారు. వారితో పాటు మాజీ ఎంపి బుట్టారేణుక రక్తదానం చేశారు. అనంతరం రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ పార్టీ శ్రేణులతో కలిసి వెల్లి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బుట్టారేణుక మాట్లాడుతూ జగనన్న ఏదైన మాట ఇస్తే మడమ తిప్పరని అలానే రానున్న 2029 ఎన్నికల్లో ప్రజలకు ఏది మాట ఇస్తారో అవన్ని తీర్చడంలో ముందుంటారని ప్రజలు విశ్వసిస్తారన్నారు. తాను ఎమ్మిగనూరులో గత ఎన్నికల్లో పోటిచేయడం , ఓటమి చెందడం జరిగిందని గుర్తు చేశారు. నాటి నుండి నేటి వరకు తన కుటుంబంను నమ్ముకున్న వారికి ఎల్లవేళల వెన్నంటి ఉంటామని బరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కెఆర్ మురారి రెడ్డి, నజీర్ అహమ్మద్, నాగేశప్ప, శివారెడ్డి గౌడు, కెఆర్.రాంకోటిరెడ్డి, వీరుపాక్షిరెడ్డి, మీసాల మల్లేష్, మల్లికార్జున చేనేత, మధు, మహబూబ్ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆదివారం కోవెలకుంట్లలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. కోవెలకంట్ల వైసీపీ నాయకుడు భీమిరెడ్డి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాలులో కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 500 మందికి ఉచితంగా అన్నదానం నిర్వహించారు. 50 మంది వైసీపీ యువ నాయకులు రక్తదానంలో పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం భీమిరెడ్డి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా నాయకుడు, ప్రజల ఆశాజ్యోతి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలకు ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడం గర్వంగా ఉందని అన్నారు. ప్రతి కార్యకర్త, నాయకుడు ఈ వేడుకల్లో పాల్గొనడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చిక్కేపల్లి ప్రసాద్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, మధుబాబు,


ర్యాలీ నిర్వహిస్తున్న వైసీపీ నాయకులు

ఉప్పరి సుబ్బరాయుడు, బివి నాగార్జున్ రెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు


తుగ్గలి లో కేక్ కట్ చేస్తున్న వైసిపి నాయకులు

**తుగ్గలి,మేజర్‌న్యూస్ :** ప్రజా శ్రేయస్సు కోసం అహర్నసులు కృషి చేసే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెంట మేమంతా ఉంటామని, పార్టీ అభివృద్ధి కోసం సైనికుల ల పనిచేస్తామని, వైఎస్ఆర్సిపి నాయకులు తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, చెరుకులపాడు రామ్మోహన్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, బసిరెడ్డి, ఎర్రగుడి రామచంద్రారెడ్డి, టిఎండి హుస్సేని, రాతన మోహన్ రెడ్డి, కడమకుంట్ల అమర్నాథ్ రెడ్డి, జిట్టా నగేష్ యాదవ్, నారాయణ నాయక్, ఎంపీపీ హనుమంతు, జడ్పిటిసి పులికొండ నాయక్, వైస్ ఎంపీపీ మల్లికార్జున రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చాంద్బాషా, మాజీ ఎంపీపీ ఎర్ర నాగప్ప, తుగ్గలి ఎంపిటిసి రాజులు అన్నారు. ఆదివారం మండలంలోని తుగ్గలి, ఎర్రగుడి, పగిడిరాయి తదితర గ్రామాలలో వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తుగ్గలిలోచెన్నకేశవస్వామి ఆలయంలోప్రత్యేకపూజలు చేసి, స్వర్గీయ వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి, కేక్ కట్ చేసి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ ఆశయ సాధన కోసం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అహర్నిశలు కృషి చేశారని గుర్తు చేశారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి అందించని సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ఒకేసారి 1,30,000 సచివాలయ ఉద్యోగులతో పాటు మరో 3 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి చరిత్ర సృష్టించారన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్సిపినాయకులు పగిడిరాయి మణిదీప్ రెడ్డి, బోడిబండ హనుమంతు, వడ్డే వెంకటరాముడు, రామకొండ చంద్రశేఖర్ రెడ్డి,నునసారాళ్ళ డాక్టర్ రంగారెడ్డి, ప్రతాపరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రాఘవరెడ్డి, ఎంబాయ్ రామాంజనేయులు, విష్ణువర్ధన్ రెడ్డి, జొన్నగిరి రఘు, జల్లా సుంకన్న, ముక్కెళ్ల గోవర్ధన్ రెడ్డి, వెంకటేశు,సత్తప్ప, సురేష్,కడమకుంట్ల రాజశేఖర్, గోవిందు రాజులు, గంగాధర్, సయ్యద్ హుస్సేన్ భాష, చెన్నంపల్లి జనార్దన్ రెడ్డి, సుంకన్న, సుభాన్, రంజాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జననేత జగన్ జన్మదిన వేడుకలు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా జననేత,వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చాగలమర్రి పట్టణంలోని ముత్యాలపాడు బస్టాండు సమీపంలో ఎంపీపీ గృహంలో ఎంపీపీ వీరభద్రుడు,వైసీపీ రాష్ట్ర కార్యనిర్వహక మండలి సభ్యులు షేక్ బాబులాల్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వైసీపీ నాయకులు ఒకరికి ఒకరు తినిపించుకుంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదినాన్ని పండగలాగా వేడుకలు జరిపారు. అనంతరం ఆయన పేదప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, పారిశ్రామికవేత్త, జిల్లా బేస్బాల్ సంఘం అధ్యక్షులు చక్రం సంస్థల అధినేత, షబ్బీర్,గణేష్‌రెడ్డి, దస్తగిరి, వైస్ ఎంపీపీ రఫి, సర్పంచ్‌లు బాలీశ్వరరెడ్డి,గోవిందయ్య, గేట్లమాబు, షబ్బీర్ అహమ్మద్,చిన్ననాయుడు,ఖాదర్‌భాష,పెయింటర్ రఫి, జాబీర్,బ్రాందీన్, బబ్లూ, పప్పీ గౌస్, ముత్యాలపాడులో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కటౌట్ కు పాలాభిషేకం కోట గారి శేషురమేష్, పవన్ కుమార్ గౌడ్( బాబు) ఎంపిటిసి వరికుటి వెంకట్రాముడుసుబ్బరాయుడు, చాంద్ బాషా, రెహమాన్, గుర్రప్ప, రెహమాన్, లూకా ప్రసాద్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు



కేక్ కట్ చేస్తున్న వైసీపీ నాయకులు

# హిందువుల్లారా ఏకం కండి

**– విజయవంతమైన హిందూ సమ్మేళన సభ**
**– బనగానపల్లె పట్టణంలో ర్యాలీ హాజరైన ప్రముఖులు**

**బనగానపల్లెమేజర్‌న్యూస్‌:** హిందువులారా ఏకం కాండి అని శ్రీశ్రీశ్రీ విరజానందస్వామి పిలుపునిచ్చారు. ఆదివారంనాడు బనగాన పల్లె పట్టణంలోని జి.ఎం.ఆర్ ఫంక్షన్‌హాల్ నందు హిందూ సమ్మేళన సభను ఏర్పాటు చేశారు. ఆర్.ఎస్.ఎస్ స్థాపించి 100 సంవత్సరాలైన శుభసందర్భంలో హిందూ సమ్మేళన నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. బనగానపల్లె పట్టణ, పరిసర ప్రాంతాల నుంచి హిందూ బంధువులంతా ఒక్కటై జై శ్రీరాం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించారు. అనంతరం శ్రీశ్రీశ్రీ విరజానందస్వామికి మరియు శ్రీమతి ఎం. పార్వతి, సురేంద్ర వారికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జ్యోతిప్రజ్వలన గావించిన అనంతరం వారు మాట్లాడుతూ కులం మన ఇంటికే పరిమితమని గడపదాటితే మన మంతా హిందువులమని తెలిపారు. మన దేవాలయ వ్యవస్థను కాపాడుకోవడం సమాజంలో సామాజిక సమరతను నిర్మాణం చేయడం కుటుంబ వ్యవస్థను బలోపేతం


సమావేశంలో మాట్లాడుతున్న విరజానందస్వామి

చేసుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. నేటి ఆధునిక ప్రపంచంలో హిందూ సాంస్కృతి సాంప్రదాయాలు పాటించడం తగ్గిపోతుందని కట్టుబొట్టు సాంప్రదాయాలతో పిల్లలను పెంచాలని మన సనాతన సాంప్రదాయాన్ని కాపాడుకోవాలని వారు తెలిపారు. హిందువులంతా ఐక్యమై ఇతర మతాలకు వారి ప్రలోభాలకు లోను కాకుండా మత మార్పిడిలను ఏమాత్రం ప్రోత్సహించకుండా హిందువులని గర్వీస్తూ హిందువుగా జీవించాలని అన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో రాబోయే భవిష్యత్తు తరాలకు హిందూ సాంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పాలని పిల్లలకు చిన్న వయస్సు నుండే హిందుత్వం గొప్పదనం తెలియజేస్తూ పెంచాలని తెలిపారు.


విరాళాన్ని అందజేస్తున్న దృశ్యం

దాదాపుగా 5వేల మందికి కాశిరెడ్డినాయన ఆశ్రమ సహకారంతో భోజన వసతిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఓ. వెంకటేశ్వరరెడ్డి వారి కుటుంబ సభ్యులు కాశిరెడ్డినాయన ఆశ్రమానికి రూ.10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి ఇందిరమ్మ హాజరయ్యారు. వీరితోపాటు మరికొంత మంది ప్రముఖులు హాజరవడం జరిగింది. హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు గాలిమద్దిలేటి రెడ్డి, కార్యదర్శి పి.ఆర్ జగన్నాథ రెడ్డి, ఎం. విశ్వనాధ రెడ్డి, దోనపాటి యాగంటిరెడ్డి, వెంకటరామిరెడ్డి, టంగుటూరి శీనయ్య, నాగిరెడ్డి, వెంకటేశ్వర్లు, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో హిందూ సమ్మేళనం విజయవంతం..

**-హిందువులు ఐకమత్యంగా ముందుకు సాగాలి...అచలానంద ఆశ్రమం పీఠాధిపతి..**
**-వేలసంఖ్యలో భారీగా తరలివచ్చిన హిందువులు..**


హాజరైన హిందూ సోదరులు

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** హిందువులు ఐకమత్యంగా ముందుకు సాగాలని, హిందువుల ఐక్యతే భారత దేశానికి పెద్ద శక్తి అని బ్రహ్మంగారిమఠం పీఠాధిపతి విరజాతీర్థ స్వామి అన్నారు. స్థానిక శ్రీరామ కళ్యాణ మండపం సమావేశం హాలులోఆదివారం



మాట్లాడుతున్న పీఠాధిపతి

ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని హిందూ ధర్మ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హిందూ సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ మనందరం హిందువులుగా పుట్టినందుకు గర్వపడాలన్నారు. హిందూ ధర్మ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.ఆది, అంతం లేని సనాతన ధర్మం ప్రపంచమంతా వ్యాపించి ఉందని కడప జిల్లా బ్రహ్మంగారిమఠం అచలానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీ విరజానంద స్వామి అనుగ్రహ భాషణం చేశారు. చేయి చేయి కలిపి అందరు సమైక్యంగా హిందూ ధర్మ స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమ సమాజ స్థాపన కోసం హిందువులంతా ఏకం కావాలని ఆయన సూచించారు. హిందూ ధర్మ పరిరక్షణకు అందరూ ఒకే తాటిపై నిలవాలని పీఠాధిపతి విరజానంద స్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు , హిందూ ధర్మ సమ్మేళనం అధ్యక్షుడు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, ప్రధాన వక్త పరశురామ్మి రామకృష్ణ, ప్రముఖ పారిశ్రామికవేత్త టీఎంసీ వేణుగోపాల్, రామకృష్ణ, బి నీలకంఠేశ్వరం, బీజేపీ నాయకులు బోరెడ్డి లక్ష్మిరెడ్డి, ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు సోముల శ్రీనివాసరెడ్డి , జన సేన నాయకులు ఇరిగెల రామచంద్ర రెడ్డి , టిడిపి నాయకులు పసల రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వరులను దర్శించుకున్న కర్నూలు ఎస్పీ


చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్‌:** శ్రీ యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి వారిని ఆదివారంనాడు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ వారు సతీసమేతంగా దర్శించుకున్నారు. వారు ఆలయానికి చేరుకోగానే ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు వారిని ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేసి ఉమామహేశ్వరుల చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మహేష్ శర్మ, లోకనాథ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని అనుమానాస్పద మృతి



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** తాలుక పోలీస్ స్టేషన్ పరిధిలోని అతిన స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న వేదికారెడ్డి(14)అనే విద్యార్థిని అనుమానస్పద స్థితిలో మృతిచెందినట్లు తాలుక పోలీసులు ఆదివారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నగరంలోని అశోక్ నగర్ (న్యూ పోస్టల్ కాలనీలో) నివాసముంటున్న అశోక్ కుమార్ రెడ్డి కూతురు అతీన స్కూల్‌లో హాస్టల్‌లో ఉంటూ 9వ తరగతి చదువుతుంది. శనివారం రాత్రి 2గంటల ప్రాంతంలో తోటి విద్యార్థులు బాత్‌రూంకు వెళ్లగా అప్పటికే మతిస్థిమితం లేకుండా పడిఉండడాన్ని గుర్తించి హాస్టల్ వార్డెన్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే విద్యార్థిని స్కూల్ సిబ్బంది కిమ్స్ హాస్పిటల్‌కు తరలించగా డాక్టర్లు అప్పటికే చనిపోయిందని తెలపడంతో పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తాలుక ఎస్ఐ మోహన్ కిషోర్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా జననేత వైయస్ జగన్ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషాలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాలలో వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ సీఎం వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, మాజీ మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి రక్తదాన శిబిరం, ఐ బ్యాంకును ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషాలు మాట్లాడుతూ జననేత మాజీ సీఎం వైయస్ జగన్ జన్మదినం రాష్ట్ర ప్రజలకు పండుగ దినం పేర్కొన్నారు. అధికారంలో ఉన్న కాలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనేక జనహిత సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలు గుండెల్లో కొలువైన జననేత వైయస్ జగన్ అని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి దేశం సుధాకర్‌రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పీపీ మధుసూధన్‌రెడ్డి, రామలింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే పరివర్తన లైఫ్ సెంటర్‌లో వైయస్ జగన్ జన్మదిన వేడుకల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషాలు పాల్గొని కేక్‌కట్ చేసి దుస్తులు, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# దేవుళ్ళకు జన్మస్థానం హిందూదేశమే..!!

**– కదంతొక్కిన హిందువులు**
**– సంస్కృతికి, సంప్రదాయాలకు, ఆచారాలకు పుట్టినిల్లు**
**– హిందుదేశం అన్నిమతాలకు నిలయం**
**– సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలి**
**– కోసిగిలో హిందూ సమ్మేళనం విజయవంతం**

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో హిందూ సమ్మేళనానికి హిందూ బంధువులందరూ కలిసికుట్టగా వచ్చి కదంతొక్కడంతో హిందూ సమ్మేళనం విజయవంతంగా ముగిసింది. ఆదివారం కోసిగిలో హిందూసమ్మేళన కార్యక్రమాన్ని హిందూ సంఘం ఆధ్వర్యంలో పెట్టడం జరిగింది. ఈ హిందూ సమ్మేళనానికి అర్లబండ పీఠాధిపతులు మంత్రిస్వామితాత, అవ్యకాంతానందసరస్వతిశివరాం అవదూత ఆశ్రమం శ్రీశ్రీశ్రీసోత్రీయ బ్రహ్మనిష్టస్వామి, ఆర్ఎస్ఎస్ సభ్యులు ఆలూరు రాఘవేంద్ర, మురళీరెడ్డి, ముత్తురెడ్డి, నాడుగేని నరసింహులు, బెట్టన్నగౌడు, లవకుశ ఈరన్న, నాడుగేని అయ్యన్న, సుందర్‌రాజ్‌దొర, నాడుగేని నాగరాజు, బుల్లినరసింహులు, చింతలగేని నర్సరెడ్డి పాల్గొనడం


సభకు భారీగా హాజరైన హిందువులు

జరిగింది. ఈ సందర్భంగా ఈ సమ్మేళనంలో చిన్నారులు ఆటల, పాటలతో ఆకట్టుకోవడం జరిగింది. భరతనాట్యం, జానపదపాటలు, భగవద్గీత యొక్క సారాంశం వంటివాటితో చిన్నారులు అలరించడం జరిగింది. చిన్నారుల నృత్యప్రదర్శన కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా పీఠాధిపతులు మంత్రిస్వామితాత, బ్రహ్మనిష్టస్వాములు, ఆలూరు రాఘవేంద్ర మాట్లాడుతూ హిందూదేశంలో పుట్టడమే



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌యస్‌యస్ సభ్యుడు రాఘవేంద్ర

పూర్వజన్మలో చేసిన పుణ్యమని వారన్నారు. హిందూదేశంలో అన్నికులాలకు, మతాలకు నిలయాన్నిచ్చి అందరూ ప్రశాంతంగా జీవించే విధంగా దేవుళ్ళు ప్రసాధించారన్నారు. ప్రతి కులస్థుడు కులాలనే పేరుతో విభజన చేసుకున్నారని ప్రతిఒక్కరు హిందూవేనని చెప్పాలన్నారు. కులాల పేరుతో విభజించి హిందూ దేశంలో చిచ్చులు పెడుతున్నారని అలాంటివాటికి దాసోహం కావద్దన్నారు. ప్రపంచ దేశాలలో హిందూదేశం ఎంతో పవిత్రమైనదని శ్రీకృష్ణుడికి, రాముడు ఇలా అన్నిదేవుళ్ళకు జన్మస్థానం హిందూదేశమని గర్వంగా చెప్పుకోవచ్చన్నారు. ఇక్కడినుండే అన్నిదేశాలు సంప్రదాయాలు, ఆచారాలను, అలవాట్లను ఆదర్శంగా తీసుకునే స్థాయికి హిందూదేశం ఎదిగిందన్నారు. హిందువులు అందరూ కలిసికట్టుగా ఉండి శత్రుదేశాలపై పోరాటాలు చేయాల్సి ఉంటుందన్నారు. అలాగే సమాజంలో ప్రతిఒక్కరు బాధ్యతగా మెలిగి పర్యావరణాన్ని, పరిశుభ్రతను వంటివాటిని పాటిస్తూ ప్లాస్టిక్ నిషేదంను పాటించాలన్నారు. సేంద్రీయ ఎరువులనే వాడుకొని మంచి పౌష్టికాహారమైన ఆహార పంటలను పండించుకోవాలన్నారు. విదేశీ మోజులోపడి చిన్నా, పెద్ద అనే తేడాలేకుండా కుటుంబ కలహాలతో గంజాయి, మద్యం వంటి వాటికి అలవాటు కాకుండా ఆదర్శంగా బతకాలన్నారు. మారుమూల గ్రామమైన కోసిగిలో హిందూసమ్మేళనంకు హిందూ బంధువులంతా కలసి ఇంత పెద్దెత్తున రావడం సంతోషకరమన్నారు.